BUMPER OFFER
(మళ్ళీ మళ్ళీ అమ్మబడదు)
అనంతపురం టౌనులో ఆర్ట్స్ కాలేజి రోడ్డు, పారిశ్రామిక ఎస్టేటు రోడ్డు, బస్టాండు, గడియారస్తంభములకు దగ్గర, కూరగాయల మార్కెట్ ఎదురుగా, నుంచి Business Centreలో గల లాభదాయకమైన వ్యాపారము [5/319] మారియు స్థలము అమ్మబడును.
SRI LAKSHMI NARASIMHA FANCY STORES
Fancy Goods Stationery & Cut Piece Dealers
New Town, ANANTAPUR. (A. P.)

303584

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 29—12—1970 Regd. R. No. 506 THE ANDHRA PATRIKA వ్యా 57 సంపుటి 265 6 పుటలు 12 పైసలు



ఫిబ్రవరి 28న లేదా మార్చి 1న లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు

ఎన్నికల ప్రధానాధికారి వెల్లడి

రాష్ట్రాల అధికారులతో చర్చించిన తర్వాత

ఖరారు కార్యక్రమం: సేన్ వర్మ సూచన

రిపబ్లిక్ దినోత్సవం తర్వాత రాష్ట్రపతిచే నోటిఫికేషన్ జారీ: బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలపంగతి తెలియదని వివరణ

భూబ్రడిల్లి, డిసెంబర్ 28:

లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో పోలింగ్ ఫిబ్రవరి 28 న గాని, మార్చి ఒకటవ తేదీ గాని ప్రారంభం కావలసి వుందని భారత ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎన్ పి సేన్ వర్మ నే డిక్కడ ప్రకటించారు.

కొన్ని రాష్ట్రాలలో పోలింగ్ ఒక రోజు మించి జరుగవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ సేన్‌వర్మ విలేకరులతో మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట ఖచ్చిత మైన ఎన్నికల కార్యక్రమాన్ని తాను ప్రకటించగలనని చెప్పారు. ఈ ఎన్నికల అధికారులంతా ఈ వారంలో ఢిల్లీలో సమావేశమవుతారని ఆయన అన్నారు. మధ్యంతర ఎన్నికల నోటిఫికేషన్లను రిపబ్లిక్ దినోత్సవం తరువాత వెంటనే జారీ చేయవలసినదిగా తాను రాష్ట్రపతిని కోరగలనని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు గురించి అడుగగా పశ్చిమబెంగాల్ శాసనసభకు ఎన్నికలు జరుపవలసిందిగా కోరుతూ ప్రభుత్వంనుంచి తనకు ఇంతవరకు ఎలాంటి నర్తవ నం రాలేదని ఆయన సమాధాన మిచ్చారు.

ఏమయినప్పటికీ సకాలంలో అలాంటి అభ్యర్థన వచ్చినట్లయితే పశ్చిమబెంగాలు శాసనసభకు ఎన్నికలనుకూడా లోక్‌సభ ఎన్ని కలతోపాటు జరుపగలమని ఆయన చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుందని, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన వివిధమైన సర్వీసులు సాధా రణ కొనసాగింపు జరుపగలమని ఆయన చెప్పారు.

ఏమయినప్పటికీ, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన వివిధమైన సర్వీసులు సాధారణ కొనసాగింపు జరుపవలసిన అవసరం ఉన్నట్లయితే ఆ విషయాన్ని ఎన్నికల అధికారులతో సంప్రదించి తగిన ఏర్పాట్లు చేయగలమని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుంది కనుక, ఆ తేదీకి ముందుగానే కొత్త లోక్‌సభ మొదటి మూడు నెలలు ఖర్చు ఓటు ఆన్ అకౌంట్ లను ఆమోదించవలసి ఉంటుంది.

ఎన్నికల ఫలితాల ప్రకటన, ఎన్నికలకు సంబంధించిన పర్యవసానాలపై మార్చి మధ్యాహ్నంవరకు వేచి చూడడం అవసరమని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సోవియెట్ విదేశ వాణిజ్య మంత్రి శ్రీ పట్టాలిచేవ్‌తో సంభాషిస్తున్న దృశ్యం. శ్రీ వి. వి. గిరికి ఎడమవైపు కూర్చున్నారు భారతదేశంలో సోవియెట్ రాయబారిగా ఉన్న శ్రీ ఎన్. ఎం. పోగోవ్.

కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం కేసు తీర్పు సమస్య

న్యూఢిల్లీ, డిశంబరు 28 : కాంగ్రెసు ఎన్నికల చిహ్నం గురించి రెండు కాంగ్రెస్ పార్టీల మధ్య వచ్చిన వివాదంపై తీర్పు ఎంత త్వరగా ఇస్తుందని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సేన్ వర్మ నేడు సరిగా సమాధానం చెప్పలేదు.

మధ్యంతర ఎన్నికలు ప్రారంభమయ్యే లోగానే ఈ తీర్పు ఇస్తుందా అన్న ప్రశ్నకు 'మేమే చూడండి' అని మాత్రమే శ్రీ సేన్ వర్మ సమాధానమిచ్చారు.

సంస్థా కాంగ్రెస్ సమాలోచనలు

మధ్యంతర ఎన్నికలను ఎదుర్కొవడానికి పార్టీ వ్యవహరాన్ని గురించి చర్చించేందుకు సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సంగతివారం భక్కడ సమావేశమవుతుంది. పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు బెంగుళూరు నుంచి భక్కడకు వచ్చారు.

తమిళనాడులో శ్రీ కామరాజ్ ఎన్నికల వ్యూహం

మద్రాసు, డిసెంబరు 28 : వ్యవస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ జనవరి మొదటి వారంలో రాష్ట్రం వ్యాపితంగా పర్యటన చేసి, కాంగ్రెస్ కార్యకర్తలతో సమాలోచనలు జరిపిన పిమ్మటనే లోక్‌సభ సీట్లకు పోటీకి వ్యవస్థా కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయాన్ని పూర్తి చేస్తారు.

జనవరి 2న లేదా 3న వ్యవస్థా కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై పార్టీ ఉమ్మడి, ఇతర పార్టీలతో పొత్తు వగైరా సమస్యలను పరిశీలిస్తుంది.

శ్రీ కామరాజ్ మంగళవారం ఢిల్లీ వెడు తున్నారు.

గుజరాత్ అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు

మంత్రివర్గం సమిష్టి: ముఖ్యమంత్రికి తుది నిర్ణయాధికారం దత్తం

అహ్మదాబాదు, డిసెంబరు 28: గుజరాత్ లోక్‌సభ ఎన్నికలతోపాటు శాసనసభకు కూడా ఎన్నికలు జరిపించాలా లేదా అనే విషయంలో తుది నిర్ణయాధికారాన్ని గుజరాత్ మంత్రివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కి ఇచ్చింది.

ముఖ్యమంత్రి నివాస భవనంలో గుజరాత్ మంత్రివర్గం నేడు గంటన్నరపాటు సమావేశమై శాసన సభకు కూడా ఎన్నికలు జరిపించే సమస్యను పరిశీలించి తుది నిర్ణయాన్ని పొయిదా వేసింది. పార్టీలోని ఇతర ప్రముఖులతో సమాలోచనలు జరిపి, ఇందుకు సంబంధించిన అన్ని సమస్యలను సమగ్రంగా పరిశీలించి వీలైనంత తుది నిర్ణయానికి రావాలని ముఖ్యమంత్రిని కోరింది. నేడంతా గుజరాత్ లోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యవస్థా కాంగ్రెస్ నాయకులు పెక్కు మంది ముఖ్యమంత్రిని కలుసుకుని తమ అభిప్రాయాలను వివరించారు.

మంత్రివర్గ సమావేశానంతరం శ్రీ హితేంద్రదేశాయ్ విలేకరులతో మాట్లాడుతూ లోక్‌సభ, శాసనసభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో పూర్తి విజయావకాశాలు పార్టీకి కలుగుతాయని తమకు వివరాలతో సహా చెప్పారన్నారు.

శాసనసభకు కూడా మధ్యంతర ఎన్నికలు జరపాలా లేదా అన్న సమస్య పై తుది నిర్ణయం రెండు రోజులలో జరగగలదని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

లోక్‌సభకు పార్టీ అభ్యర్థుల నిర్ణయానికి గాను ప్రదేశ్ ఎన్నికల సంఘసమావేశం రెండు, మూడు రోజులలో జరగగలదని పి. పి. సి. కార్యదర్శి శ్రీ బ్రహ్మకుమార్‌భట్ నిలేఖరులకు చెప్పారు.

వ్యవస్థా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొడానికి గాను ఢిల్లీకి బయలుదేరనున్న ముఖ్యమంత్రి తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు.

రాష్ట్ర రాజధానిలో తాను పుండవలసిన పరిస్థితులు వున్నందున ఆయన ఢిల్లీ ప్రయాణం విరమించుకున్నారు కేంద్ర నాయకులలో చర్చలకు గాను కొన్ని రోజుల తర్వాత శ్రీ హితేంద్రదేశాయ్ ఢిల్లీ వెళ్లగలరని భావిస్తున్నారు.

ప్రధాని వేంకటస్వామి బెదిరింపులకు లొంగరు

మధ్యంతర ఎన్నికలపై సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప వ్యాఖ్య: కేంద్ర బడ్జెటుపై అతుల్య ఘోష్ విమర్శ

బెంగుళూరు, డిసెంబరు 28

"లోక్‌సభ రద్దు అనేది, వ్యవహారాలు వస్తుతం నడుస్తున్న తీరునుబట్టి ముందుగానే ఊహించబడిం దమ. అందుచేత ప్రజాస్వామ్యానికి ఓటు వేయాలో, లేక నియంతృత్వానికి ఓటు వేయాలో తేల్చుకోవలసింది ప్రజలే" అని సంస్థాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప ఉద్ఘాటించారు.

పానన్‌నుంచి గత రాత్రి ప్రత్యేక విమానంలో బెంగుళూరు చేరుకున్న తర్వాత శ్రీ నిజలింగప్ప విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మేక వన్నె పులి రూపాన్ని ప్రజలు బహిర్గతం చేయవలసిన సమయం ఆసన్నమయినదన్నారు.

తాను ప్రధాని వ్యక్తిత్వాన్ని, సంస్కరణ వాదమును విధానాలను అవలంబిస్తున్నానంటూ చేసే వాదాలలో వసలేదని ప్రజలు గుర్తిస్తుండడంలో మధ్యంతర ఎన్నికలు జరపడం ఒక్కటే శ్రీమతి ఇందిరాగాంధికి మిగిలిన మార్గమని, మరికొంత ఆలస్యం జరిగితే ఆవిడ బండారం మొత్తం బయట పడుతుందని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం దేశ ప్రజలకు సుగిల్చినది విరుద్ధోగములను, ధర పెరుగుదల, శాంతిభద్రతల పరిస్థితి క్షీణత మాత్రమేనని, దేశాన్ని సోషలిస్టు పుంపుదానికి ఆమె చేసే ప్రయత్నాలను తిప్పికొట్టే అవకాశం ఇప్పుడు ప్రజలకు లభించినదని ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్

తిరువిరాపల్లి :— లోక్‌సభ రద్దు ముందుగా ఊహించనటువంటి చర్య కాదని శ్రీ కామరాజ్ విన్న రాత్రి అన్నారు.

మధ్యంతర ఎన్నికల కోసం సంస్థా కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు నేతలు కలిసి పని చేయాలన్నారు.

శ్రీ కాంతిలాల్ ఘియా

అహ్మదాబాద్ :— అధికారంనుంచి తొలగి, మధ్యంతర ఎన్నికలను కోరాలన్న ప్రధాని నిర్ణయం ఆమె అధికార దాహంతో ఉన్నదన్న ఆరోపణను నమ్మి చేస్తున్నారని గుజరాత్ కొత్త కాంగ్రెసు కన్వీనర్ శ్రీ కాంతిలాల్ ఘియా అన్నారు.

ప్రధాని నిర్ణయం అద్భుతమైనదని శ్రీ సుబోద్ మెహతా (మి.క.) అన్నారు. ఎన్నికలలో పూర్తి విశ్వాసంతో పోటీ చేస్తామని గుజరాత్ ప్రదేశ్ సంస్థా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బ్రహ్మకుమార్ భట్ అన్నారు.

ఆశ్చర్యం కలించే రీతిలో ఉన్నాయి : అతుల్య ఘోష్ వ్యాఖ్య

కలకత్తా, డిసెంబరు 28 : లోక్‌సభను రద్దు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వు జారీ అయినతీరు ప్రజాస్వామిక దేశాలన్నింటికి విస్మయం కల్గిస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ వ్యాఖ్యానించారు.

ఈ రకం జూదంలో పాల్గొనవలసిందిగా ప్రజలను ఎందుకు ఆహ్వానిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

స్వేచ్ఛావిపణి చక్కెర కోటా 40%కి పెంపు

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం: కంట్రోలు ధరలో విక్రయానికి 60 శాతం కేటాయింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:

స్వేచ్ఛా విపణిలో విక్రయానికి అనుమతించబడే చందదార కోటా శాతాన్ని పెంచటానికి కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం కంట్రోలు ధరకు విక్రయానికి 60 శాతం, స్వేచ్ఛా విపణికి 40 శాతం నిరుపను కేటాయిస్తారు.

ప్రస్తుతం కంట్రోలు ధరకు కేటాయించే నరుకు 70 శాతం, స్వేచ్ఛా విపణికి 30 శాతం నరుకు కేటాయిస్తున్నారు.

నేడు ప్రభుత్వం నిర్ణయించిన విధానం ప్రకారం 60 శాతం నరుకును కంట్రోలు ధరలపై విక్రయానికి దౌక దుకాణాలకు కేటాయిస్తారు.

ఇంతవరకు చక్కెర ఉత్పత్తిలో 70 శాతాన్ని కంట్రోలు ధరకు విక్రయిస్తున్నారు. మిగిలిన 30 శాతం చక్కెరను స్వేచ్ఛా విపణిలో విక్రయానికి అనుమతించారు.

ఫ్రుడు మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాలవల్ల ఈ నిబంధన ఇంకేమాత్రం అమలులో ఉండదు. చక్కెర విషయంలో పాక్షికమైన కంట్రోలు విధానంలో నవరణల్ని తీసుకుని రావడం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆహార, వ్యవసాయశాఖ ఆతిథ్య పార్లమెంటు గత సమావేశంలోనే చెప్పారు. చెరకు రైతులుగాని, వినియోగదారులుగాని ఏ విధంగాను దెబ్బతినకుండా ఉండేటట్లు చూడడమే తమ కొత్త విధానం ప్రధానోద్దేశం కాగలదని కూడా ఆయన అన్నారు.

బొగ్గు ధరను పెంచాలన్న బొగ్గు పరిశ్రమవారి కోర్కెను కూడా మంత్రివర్గం పరిశీలించింది. బొగ్గు ధరలను పెంచితే దేశ ఆర్థిక వ్యవస్థలోని వివిధ అంశాలపై దాని ప్రభావం ఏ విధంగా ఉంటుందో నిపుణులు పరిశీలించి ఏ సంగతీ చెప్పేంతవరకు మంత్రివర్గం తన నిర్ణయాన్ని వాయిదా వేసింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు గురించి పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారసులపైన, రాష్ట్రాలలో శాంతి భద్రతల పరిస్థితిని అదుపులో పెట్టడానికి ఏ పరిస్థితులలో సాయుధ దళాలను తరలించాలన్న సమస్య గురించికూడా మంత్రివర్గం తన నిర్ణయాన్ని వాయిదా వేసింది.

దేశంలో చందదార పరిస్థితి మెరుగుగా ఉన్నందున స్వేచ్ఛా విపణి కోటా పెంచటానికి కేంద్రం నిర్ణయించిందని తెలుస్తున్నది.

విమియదారుల శ్రేయస్సుకు భంగ కరం కాకుండా మార్కెట్‌లోకి చందదార విడుదలను ప్రభుత్వం క్రమబద్ధం చేస్తుంది.

లోక్‌సభకు ఎన్నికలు హైదరాబాదు కార్పొరేషన్ హర్షామోదాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 28: లోక్‌సభ రద్దు, మధ్యంతర ఎన్నికలు జరుగగలవనే అధికార ప్రకటన భక్కడి రాజకీయ వర్గాలకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించలేదు.

ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెస్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ జైపాల్‌రెడ్డి నేడొక ప్రకటన చేస్తూ లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో తమ పార్టీ ఘనమైన విజయాన్ని సాధించగలదన్నారు. మధ్యంతర ఎన్నికలకు ప్రధాని చేసిన నిర్ణయాన్ని హర్షించారు.

తెలంగాణా ప్రజాసమితి పర్యంతరం కూడా రెండు అసెంబ్లీ ఉప ఎన్నికలలో పొందిన విజయోత్సాహంతో, తెలంగాణాలోని అన్ని లోక్‌సభ సీట్లు తాము గెలుచుకోగలమని చెబుతున్నారు.

తెలంగాణా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, ప్రధాని నిర్ణయాన్ని సాహసోపేతమైనదిగా వర్ణించారు. ఈ పరిణామాన్ని హర్షించారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ

విజయవాడలో జనవరి 3 న సమావేశం

విజయవాడ, డిసెంబరు 28: ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ పార్లమెంటరీబోర్డు రాష్ట్ర కార్యవర్గం 1971 జనవరి 3 వ తేదీ మధ్యాహ్నం విజయవాడ నవరంగ్‌టాకీస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో సమావేశం కాగలవని పార్టీ అధ్యక్షులు శ్రీ కొత్తలక్ష్మన్న నేడు ప్రకటించారు.

లోక్‌సభ సీట్లకు అభ్యర్థుల నిర్ణయం వంటి ప్రధాన సమస్యలు చర్చనీయాంశాలుగా వున్నందున ఈ సమావేశానికు సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు పార్టీ కానున సభ్యులు హాజరు కావాలని కూడా ఈ ప్రకటనలో శ్రీ లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు.

మధ్యంతర ఎన్నికలకు స్వతంత్ర పార్టీ భయపడుతున్నదని ఏ కాంగ్రెస్ నాయకుడయినా చెప్పడం పూర్తి పొరపాటు కాగలదని స్వతంత్ర పార్టీ నాయకుడు ఎన్. జి. రంగా ధీటుగా పేర్కొనడం ప్రకటన చేశారు.

కొత్త కాంగ్రెస్ సభ్యులు శ్రీ బసవపున్నయ్య, శ్రీ కేశవరావు వేసిన ప్రకటనను శ్రీ రంగా ఖండిస్తూ ఎన్నికలకు పార్టీలో సంసిద్ధతను గురించి కాక, ఎన్నికలను తెచ్చి పెట్టిన తీరు మాత్రమే రాజకీయమైన విధానాంశమైనదని వివరించారు.

అమరావతి కళాశాల విద్యార్థులమ్మె

అమరావతి, డిసెంబరు 28: భక్కడి ఎస్. కె. బి. ఆర్. శాలలోని పి. యు. సి. విద్యార్థులందరు ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు నేడు సమ్మెలో కూడా. నేటి నుండి ప్రారంభమైన అర్ధ వార్షిక పరీక్షలను బహిష్కరించారు.(స్వ.వి.)

చక్కెర, పొగాకు, వస్త్రాలపై ఎక్సయిజు సుంకాల పెంపు

ఇప్పటి ఏర్పాటు కొనసాగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 28: చక్కెర పొగాకు, వస్త్రాల పై రాష్ట్రాలు విధించే అమ్మకం పన్ను స్థానే అదనపు ఎక్సయిజు సుంకం విధించడానికి ప్రస్తుతం పున్నపద్ధాయి ఇక ముందు కూడా కొనసాగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు నిర్ణయించాయి.

అయితే నీటి పై విధించే ఎక్సయిజు సుంకంతో కొన్ని సర్దుబాట్లు జరుగుతాయి. దాని వలితంగా వచ్చే మూడేళ్లలోను నీటి మీద ఎక్సయిజు సుంకం పెరుగుతుంది. తద్వారా రాష్ట్రాల వాటాకు పెద్ద రాబడి వస్తుంది.

జాతీయ అభివృద్ధి మండలి నియమించిన ముఖ్యమంత్రుల సంఘం చేసి విషయాన్ని చర్చించి, పై నిర్ణయాలు చేసింది.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ ముఖ్యమంత్రుల సంఘం సమావేశం ముగింపు కాగానే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళికా కాలంలో అదనపు ఎక్సయిజు సుంకాలవల్ల తమకు ఎంతగా రు. 120 నుంచి రు. 150 కోట్లు రాబట్టవలసి వుంటుందని రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయన్నారు. ప్రస్తుతం నీటికి 4.5 వంతుగా వున్న (కిలోగ్రాములకు) ఎక్సయిజు సుంకాలను సగటున 10.8 రూపాయలకు పెంచడంవల్ల అభివృద్ధి పథకాల్లో ఎంత పెరుగుదల వుంటుందో ఆయన వివరించారు.

భూమితో ఖజానాలు దివాలా

రు. 150 కోట్ల బుణాలు

వాలుగవ పణాళికా కాలంలో పొదుపు ప్రభుత్వ నిరయం: ఉపముఖ్యమంత్రి వెలడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 28 : నాలుగవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో భూమి తనఖా బ్యాంకులద్వారా దీర్ఘకాలిక బుణాలు, అభివృద్ధి పథకాల ప్రతేక బుణాల రూపంలో రు. 150 కోట్లు బుణసౌకర్యం కల్పించదలిగి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ ప్రకటించారు.

ప్రతిపాదిత భూమితనఖా బ్యాంకుల ప్రతినిధుల తొమ్మిదవ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ గ్రామీణ ప్రాంతాలలో రోజు రోజుకు పెరిగి పోతున్న బుణ భారం పట్ల ఉపముఖ్యమంత్రి తనఆందోళనవ్యక్తంచేశారు.

ప్రతిపాదిత సంస్థేకంగా ప్రపంచబ్యాంకు రాష్ట్ర వ్యవసాయ సంస్థ శ్రీ కాకాని వెంకటరత్నం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భూమి తనఖా బ్యాంకులు పని చేస్తున్న తీరును వివరించారు. కొన్ని చోట్ల భూమి అభివృద్ధి అనే పేరుతో వ్యవసాయం పరాకాష్ఠగా జరుగుతున్నదని శ్రీ వెంకటరత్నం అన్నారు.

ఇటువంటి పరిస్థితులలో జరుగుతున్న కుంభకోణాలనుంచికాపాడేటట్లుగా కనిష్ఠంగా ప్రతిపాదనలు రూపొందించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఉపముఖ్యమంత్రి 1928లో గ్రామీణ బుణ భారం గురించి రాయల్ కమిషన్ వారు సమర్పించిన నివేదికలో పేర్కొన్న బడిన పరిస్థితులు ఈ నాటికి అంతకు మించి పుండగూడదనిచెప్పినట్లు గ్రామాలలో పుండగూడదనినివారించవలసిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి భూమి తనఖా బ్యాంకులు తమ కార్యకలాపాలను ప్రారంభించిన తర్వాత ఇంతవరకు ఎంత రుణాలు ఇచ్చాయో వివరించవలసిందిగా కోరారు.

బ్యాంకుల నిర్వహణలో సాధ్యమైనంత వ్యయాన్ని చెప్పి మూలధన దృక్పథంతో రైతులకు వారి భూమి అభివృద్ధి అవసరాలకు మాత్రమే బుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

రాష్ట్ర కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ అగారెడ్డి మంత్రి లకు, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో 25 కోట్ల రూపాయలు అప్పులు ఇవ్వాలని చేయవలసిన బ్యాంకు నిర్ణయించుకున్నదని అన్నారు.

భూమి తనఖా బ్యాంకు సరిపాలనను ఏకీకరణం చేయాలనే తలంపుతో ఎందుగారం కరీంనగర్‌లో ప్రాంతీయ కార్యాలయాలు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని ఆయన కోరారు.

పంచ బ్యాంకు తోడ్పాటు

ప్రపంచ బ్యాంక సహాయంతో నూడు మూలధన కాలంలో మొదటి సంవత్సరం రు. 8 కోట్లు ఖర్చు చేయాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (పాజెక్టు విభాగము)
శ్రీశైలం (ప్రాజెక్టు పబ్లిక్ సివిల్)
శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా
పెండరు నోటీసు నెం 8/70-71

ఈ దిగువ నుదహరించిన పనికిగాను సీలువేసిన పెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము నందు ది. 23--1--1971 సాయంత్రము గం. 4--00ల వరకు తీసుకొనబడును.

పనియొక్క వివరము	అంచనా మొత్తం	ధరావత్తు పారములఖరీదు	పెండరు ఫారము కాలపరిమితి
1. శ్రీశైలం డాము 6, 7, 8 బ్లాకులలో రాతి కట్టడము కట్టుట. (అంచనా 520.00ల 560.00ల ——మండి——వరకు) 189.50మి 204.3మి.	రూ. 43,500	రూ.పై. 30--90	30--5--72 వరకు
2. శ్రీశైలండాము 9, 10, 11బ్లాకులలో రాతికట్టడము కట్టుట. (అంచనా 520.00ల 500.00ల ——మండి——వరకు) 189.50మి. 204.3మి	55,000	30--90	30--5--72 వరకు

పెండరుఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరువారి వర్కుసైటు ఆఫీసైన శ్రీశైలం డామ్ తమ్ము పొన్ను (శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ కర్నూలు జిల్లా), ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపుకొనవలెను. పెండరు ఫారములు ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టులోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద Pay and Accounts Officer శ్రీశైలం ప్రాజెక్టువారి ఖాతాకు డ్రాఫ్టుగా చెల్లించి సదరు డ్రాఫ్టును దరఖాస్తుతో పంపవలయును.

పెండరుఫారములకు దరఖాస్తులు పంపుకొనుటకు 12--1--71 ఆఖరుతేది.

పెండరుఫారములు ఆఫీసు పనిచేయుకాలములో 12--1--71 నుండి 19-1-71 తేదీలలో ఆఫీసునందు దొరుకును.

పెండరుఫారములు ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితుల లోను వాపసు చేయబడదు.

వదిహేనులక్షల రూపాయల పైబడి విలువగల పనులకుగాని రిజిస్టరు చేయించుకున్న 1వ తరగతి కంట్రాక్టర్లు మాత్రమే రిజిస్ట్రేషన్ ఆర్డరు జతపరచి దరఖాస్తు పెట్టుకొనవలెను.

షరా:- శ్రీశైలము ప్రాజెక్టు వీపీ ఇంజనీరువారి వద్ద రూ. 50,000 ల నిలకడ ధరావతు గలిగియుండి సదరు నిమిత్తము బాండు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై ధరావతు మొత్తములో 2/5 వంతు చెల్లించుటకు అనుమతి యివ్వబడినది.

(ఎం) పి ఆర్. గోపాలకృష్ణా రెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు.
(శ్రీశైలము ప్రాజెక్టు పబ్లిక్ వర్కులు (సివిల్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు భాగము)
నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ
పెండరు నోటీసు నెం. 4/70-71

ఈ దిగువ పదహారించిన పనులకుగాను సీలువేసిన పెండర్లు నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగు ఇంజనీరు వారికే కారవుడి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసునందు తేది 29—1—71వ సాయంత్రం గం. 4—00 వరకు తీసుకొనబడి అదే రోజున సాయంత్రము గం. 4—30 లకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టుమని డిపాజిట్టు	ఒకపెండరు ఫారం ఖరీదు	కాంట్రాక్టు కాలపరిమితి
1.	నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 122.36 (మై 75/6+150) వద్ద కట్టబడిన చప్టాకి వాగు అక్విడక్టునకు మళ్ళింపు కాలువ (Diversion channel) తవ్వుట.	రూ. 1,300	రూ.పై. 15—50	4నెలలు
2.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ. 103.581 నుండి కి.మీ. 105.190(మై 64/2+588 నుండి మై 65/2+588 వరకు) తవ్వుట.	16,650	25—85	18నెలలు
3.	నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 96.942 (మై 60/1+592) వద్ద సూపర్‌పాసేజ కట్టుట.	4,550	25—85	18నెలలు
4.	నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 117.100 (మై 72/6+090) వద్ద సూపర్ పాసేజ కట్టుట.	9,350	25—85	18నెలలు.

II. చేసిన పని విలువనుండి 7½ శాతము తదుపరి సెక్యూరిటీ డిపాజిట్‌గా బిల్లులనుండి పట్టుకొనబడును.

III. పెండరుఫారం కొరకు దరఖాస్తులు తేది 20—1—71 లోపున ఈ ఆఫీసుకు చేరుటగాను పంపవలయును.

IV. పెండరు ఫారములు తేది 25—1—71 నుండి 28—1—71 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం గం. 10—30 ని. లనుండి సాయంత్రము గం. 5—00 ల వరకు యివ్వబడును.

V. కాంట్రాక్టు ఫారం :— ఎంపేయిదు.

VI. పెండరు ఫారముల ఖరీదును, పేమెంట్ అవుచెంట్సు ఆఫీసరు లిగంగుంట్ల వారి పేర ఇండియా, లేక హైదరాబాద్ స్టేట్ బ్యాంకు బ్రాంచిలో చెల్లించి, డ్రాఫ్టును కొని, సదరు డ్రాఫ్టును పెండరుఫారము దరఖాస్తుతో జతపరచి సంబంధిత సొమ్ము యేట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

VII. పెండరు పెట్టేటాలు కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మొదటి లేక రెండవ లేక మూడవ తరగతి (కింద రిజిస్టరు చేయించుకున్నవారై ఉండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రముల నకలును పెండరుఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

మొదటి లేక రెండవ తరగతిసంబు రిజిస్టరయిన కాంట్రాక్టరులు మాత్రమే 2వ పనికి దరఖాస్తు పంపుకొనవచ్చును.

గమనిక :— నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీరు (కాలువలు) వారి వద్ద రూ. 50,000 పెట్టుబాటి డిపాజిట్ చెల్లించినవారు పైన పేర్కొనబడిన యొక్కువ మొత్తపు డిపాజిట్టులో 2/5 వ వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసిన పని విలువలో 3½% చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లునుండి పట్టుకొనబడును.

కె వీ రా స్వా మి,
సూపరింటెండింగ్ ఇంజనీరు
నాగార్జునసాగర్ కాలువల పర్యవేక్షణ, కారవుడి.

కారవుడి,
తేది. 23—12—70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటీసు

ఇందుమూలముగా ప్రజలందరికి ఈ క్రింది విషయములు తెలియజేయడమైనది.

[1] ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఆటపరిశ్రమలు [వ్యాపార (క్రమబద్ధీకరణ) ఆర్డినెన్సు ప్రకారం, (ప్రభుత్వముతరపున ఏకాధికారులు కచ్చితంగా నుటద్వారా లీడీ ఆకుల వ్యాపార (క్రమబద్ధీకరణ, అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, జిల్లాలలోని, మరియు కృష్ణా జిల్లాలోని తిరువూరు తాలూకా నిజయవాడ తాలూకాలోని పీవులపాడు, మునగపాడు గ్రామాలలోను, వుట్నూరు గ్రామాలలోను, 22 ఆగస్టు డివిజనులలో ది 9—11—70 తేదినుండి ఆకులలోకి పిలకొని రాబడినది. ఈ ఆర్డినెన్సు నిబంధనల ననుసరించి (ప్రభుత్వము, (ప్రభుత్వముచేత అధికృతుడైన అధికారి తో ఇక యీయాటిటకు నియమించబడిన పెండెంటు, తప్ప, యితర వ్యక్తి ఎవర్తైన పై చెప్పబడిన 22 డివిజనులలో లీడీ ఆకులు కొనుగోలు చేయకూడదు, రవాణా చేయు కూడదు.

[2] పై చెప్పబడిన ఆర్డినెన్సు క్రింద, నియమనములు, 5 డిసెంబరు, 1970 తేదిన (ప్రకటితమైన 30 వ. రు అసాధారణ రాజపత్రములో (ప్రకటింపబడినవి. మరియు

[3] పై చెప్పబడిన ఆర్డినెన్సు నియమముల (ప్రకారము [i] లీడీ ఆకుల ఉత్పత్తిదారు, ఆర్డినెన్సులోని 10 వ నిబంధన (ప్రకారము తమ్ను నమోదు చేయించుకొనిన పిదప, నియమములలో నిర్ణయింపబడిన విధముగా తాను విక్రయింపగోరు లీడీ ఆకులు (ప్రభుత్వమునకు విక్రయించవలెను. [ii] (ప్రభుత్వ ముచే కొనుగోలు చేయబడిన, తక్ష (ప్రోగు చేయబడిన బీడీ ఆకులు కొనుటకుగాను, బీడీలు తయారుచేయు ఉత్పత్తిదార్లు, బీడీ ఆకుల ఎగుమతిదార్లు, ఆర్డినెన్సులోని 11 వ నిబంధన (ప్రకారము తమ్ము తాము నమోదు చేయించుకొనవలెను.

ఆబకారీ శాఖాధికారి,
ఆల్‌మూన్ ఆకుల పర్మిట్లు,
హైదరాబాదు.

'ఆంధ్రప్రదేశ్'
వంశాంతి జనవరి, 71
(ప్రత్యేక పంచిక
(ముఖ్యమంత్రి వందేశంతో)
★
కొందరు రచయితలు

శ్రీయుతులు కొడవటిగంటి కుటుంబరావు, ఎం. హైడిరాజు, గంటేడెవ్, దివాకర్ల వేంకటావధాని, గొల్లపూడి మారుతిరావు, జి. కల్యాణసింగ్, కాళోజీ, ముదిగొండ వీరభద్రమూర్తి, శశాంక.

—: (ప్రత్యేక ఆకర్షణ :—
ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా అరిగిన కవి సమ్మేళన కార్యక్రమం

వెల మామూలే — 50 పైసలు
మా కాపీ ముందుగా ఎఱింబుపద్ది రిజర్వు చేసుకోండి.

"ఆంధ్రప్రదేశ్"
తెలుగు, భగ్లీషు, హిందీ, ఉర్దూ, భాషల్లో (పతి నెలా వెలువడుతూంది. ఏ భాషలో బావా పాలు చందా ఆరు రూపాయలే! వేజీ చందాదారులుగా చేరండి.

"ఆంధ్రప్రదేశ్" మాసపత్రికలో (ప్రకటనలు చేయండి
(ప్రకటన రేట్లు (నాలుగు భాషల పత్రికలలో (ప్రకటనలకు
ముఖచిత్ర అట్ట — రూ. 500/-
వెనుకవైపు అట్ట — రూ. 600/-
లోపలి పేజీ — రూ. 400/-
లోపలి సగము పేజీ — రూ. 250/-

వసూలర్, పౌరసంబంధ, యాత్రికశాఖ, హైదరాబాద్-1.

నాలుగు ఏండ్ల ప్రాథమిక విద్య
—విద్యాశాఖ డైరెక్టరు వివరణ

(ఆంధ్రపత్రిక (పతినిధి) గుంటూరు, డిసెంబర్ 28 :

విద్యా (ప్రమాణాల మెరుగుదలకు (ప్రాథమిక విద్యను అయిదు నుంచి నాలుగు సంవత్సరాలకు మారుస్తూ నాలుగు సంవత్సరాలకు నిర్ణయించాలని (ప్రభుత్వానికి (ప్రతిపాదనలు చేయడం జరిగిందని



రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేదీ: 26—12—70
రూ. 5000 పై జు.నెం.G.394488
రూ. 500 పై జాపంది నెంబర్లు 7.
E. 025991 F. 847401
C. 60782 B. 677061
E. 077783 E. 078602
A. 606113
ఇతర సిరీస్‌లోగల పై నెంబర్లకుఒకటికి రు.50వంతున 56కన్సొలేషన్ పైజులు

జైరెక్టర్ స్కూల్ సీవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

అమ్మకము

కాకినాడ 2 మైళ్ల దూరములో మిప్ప జంగిపిల్లి మాబిడితోట 3½ ఎకరములు అమ్మబడును. వలయువారు క్రింది ఎడ్రసుకు వ్రాయవలెను. ఎడ్రసు నబ్జివీమ ఇన్లీ వబ్బు బాయమ్మ, C/o శ్రీ జలరామదాసు 49-18-3, అలివాగరము, విశాఖపట్నం-4A.P.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటీసు

కందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమనది ఏమనగా—

(ప్రభుత్వము వారు 1971 వ సంవత్సరపు బీడీ ఆకుల సీజనులో కొనబోవు తేక (ప్రాగుజేయుటపై బీడీ ఆకులు కొనుగోలు చేయుటకుగాను పెండర్లు కోరబడుతూ, పెండరు నోటీసు జారీచేయబడింది. పెండరు నోటీసు పొందగోరువారు కర్నూలులో ఆఫ్ పారెస్టర్స్, ఆసిస్టెంట్ కిప్ పర్మిట్లు, హైదరాబాదు—4 కు (వాసి పెండరు నోటీసులు పొందవచ్చును. పెండరు కాగితములు పై చెప్పబడిన కన్సర్వేటరుగారిచేత నుండిగాని, అదిలాబాదు, హైదరాబాదు, వరంగల్, ఖమ్మం కన్సర్వేటరుగార్ల వద్దనుండిగాని, లేక యీ వ్యాపార (క్రమబద్ధీకరణ అమలులోవున్న 22 డివిజనులలో ఏ డివిజనల్ పారెస్టు ఆఫీసరు వద్దనుండిగాని పొందవచ్చును.

డివిజనల్ కార్యాలయాల్లో పెండర్లు 12 వ జనవరి, 1971 వరకు స్వీకరించ బడును. పర్మిట్లు కార్యాలయాల్లోను, కన్సర్వేటరు ఆఫ్ పారెస్టు, (ప్రభుత్వ వ్యాపార మండలము, హైదరాబాదు కార్యాలయములోను, పెండర్లు 16వ జనవరి వరకు స్వీకరించబడును.

కన్సర్వేటరు ఆఫ్ పారెస్టు,
(ప్రభుత్వ వ్యాపార మండలము,
హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పి డబ్ల్యు డి. (ఆర్ అండ్ బి) శాఖ
అమ్మకం నోటిఫికేషన్

ఈ శాఖకు చెందిన క్రింది ఉపయోగము లేని ఎ. & పి. తేది 6—1—71 వ ఉదయం 11 గంటలకు, ఆసిస్టెంట్ యింజనీరు ఆఫీసు ఆర్. & బి., ఎ & ఎం. రాజమండ్రి ఆఫీసు ఆవరణములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి., ఎ&ఎం విభాగము, వారిచే బహిరంగముగా విక్రయింపబడును.

పాటలో పాల్గొనదలచినవారు, వేలమునకు ముందు రు. 790/—డిపాజిట్టు చెల్లించవలెను. వేలము పూర్తియయిన వెంటనే విజయము పొందని పాటదారుల డిపాజిట్టు తిరిగి ఇవ్వబడును.

పామర్రు రాజమండ్రి ఎ&ఎం వర్కుషెడ్‌నందు ఉన్నవి. వీటిని పని దినములలో ప.1 గంట నుండి సా. 5 గంటల వరకు తనిఖీ చేసుకొనవచ్చును.

విజయము పొందిన పాటదార్లు, పాట మొత్తములో భాయవరపిన 30 పాతబాణలలోగా నిల్వ సొమ్మును చెల్లించవలెను. అట్లు చేయని యెడల డిపాజిట్టు మొత్తము జప్తుచేసుకొనబడును. అమ్మకపు వరతులన్నియు ఏపీ తయ్యడికోడ్ యొక్క అసెంబ్లీస్‌నందు తెలిపిన ప్రకారం ఉండగలదు.

వరుస నెం.	సామగ్రి పేరు.	సంఖ్య లేక పరిమాణం
1.	ఉపయోగం లేని కార్లు	117 నెం.
2.	ఉపయోగములోని డాడ్జి లారీ ఎపీ. 1618 [1945 మాడల్ పెట్రోల్ లారీ] పూర్తిగా అరిగిపోయినది. అనేక భాగములు పాడై చెడిపోయినవి.	1 నెం.
3.	లారీ ఎయిర్ కంప్రెసర్ తారీ ఎమ్ఎం చెక్ వోకల్స్ వీడిభాగములతో అభించగలదు. బండిపూర్తిగా అరిగి పోయినది. అనేక బాగాలు పాడై చెడి పోయిను.	1 నెం.
4.	డాడ్జిలారీ డి ఏ 2626 [1946 మాడల్— వీడిభాగములతో అభించ గలదు.] బండి పూర్తిగా అరిగిపోయినది. మరియు అనేక బాగాలు పాడై చెడిపోయినవి.	1 నెం.

ఎం. ఎస్. సత్యనారాయణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ & బి. ఎ. & ఎం. డివిజన్,
విజయవాడ.

అరకుంభమేళ
25 లక్షల యాత్రికులు
రాగలరని అధికారుల అంచనా

అలహాబాద్, డిసెంబర్ 27 :. అర్ధకుంభ మేళ ఉత్సవాల సందర్భంగా గంగా, యమునా సరస్వతి, నదుల సంగమ (ప్రదేశమైన (తివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేయటానికై జనవరి (ప్రారంభమండి లక్ష లాది యాత్రికులు రాగలరని భావిస్తున్నారు.

కుంభమేళ దర్శాపు పంపుల సేవల పీపర్సు పేరకు ఉత్సవాలు జరిగే 22 వేల ఎకరాల (ప్రాంతాన్ని ఏడు విభాగాలుగా విభజించారు. గంగావదిపై 7 తాత్కాలిక వంతెనలను నిర్మించారు.

1954లో వలె పెద్దఎత్తున తొక్కిసలాట జరిగి వందలాది (ప్రజలు నలిగి చనిపోకుండా ఉండడానికై యీసారి అధికారులు ముందు జాగ్రత్త చర్యలు అనేకం తీసుకొన్నారు.

అప్పుడే యీ (ప్రాంతంలో అపేక సుదారాలు, కుటీరాలు వెలిసాయి. విభిన్న మతాచారాలను సూచించే కాషాయివర్ణం జెండాలు పీటమీద ఎగురుతున్నాయి.

పెప్ పిల్గినవాడు అగగా జనవరి 11వ నుంచి 3 లక్షల మంది యాత్రీకులు పవిత్ర స్నానాలకై రాగలరని ఆశిస్తున్నారు. ఆ తరువాత మూడు రోజులు అగగా సంక్రాంతి రోజున యీ సంఖ్య 15 లక్షలకు వెరుగు తుంది. సంక్రాంతి దినం (ప్రధానమైన మొదటి పవిత్ర స్నానాల వర్యదినం.

జనవరి 31వ తేదీన మహా పంచమినాడు అత్యంత (ప్రధానమైన స్నానాల ఉత్సవం జరుగుతుంది. ఆ రోజు (తివేణి సంగమంలో మరిగా 25 లక్షల మంది స్నానాలు చేయగలరని అంచనా. జనవరి 26వ తేని అమావాస్య. ఫిబ్రవరి 10 మాఘపౌర్ణిమ, ఫిబ్రవరి 23 శివరాత్రి ప్రధానమైనవి.

స్నానాల కార్యక్రమం (పతి రోజూ తెల్ల వారు ఝామునే (ప్రారంభమవుతుంది. ఊరేగింపులుగా సాధువులు, భైరాగులు, యాత్రికులు బయలుదేరి వెళ్ళి బోట్లలో (తివేణి సంగమానికి వెళ్ళి స్నానాలు చేస్తారు. తదిరి అర్ధకుంభమేళకువేలాది పనులను ఏర్పాటు చేస్తున్నారు. స్నానాల తరువాత వీటిలో చాలామంది ఉచ్చుకు వచ్చి కేశాలను చెయించుకుంటారు. ఉచ్చులకొద్ది కేశాలు (ప్రత్యేకంగా ఏర్పాటుచేసి పిలగుంటలలోకి చేరవేస్తారు.

అర్ధకుంభమేళ ఉత్సవంలో 140 పతి సంస్థలు యీ (ప్రాంతంలో కార్యాలయాలను తెరుస్తాయని తెలుస్తున్నది.

ఊరేగింపులో ఎవరు ముందు ఎవరు వెనుక అని విషయంలో సాధువులు ఎప్పుడు వైపర్యాదలను పాటిస్తారేరు. ఈ విషయంలో అపవాదులకు పోలీసులు జరుగుతూ ఉంటారు. ఊరేగింపులలో సాధారణంగా అర్ధ నగ్న, దిగంబర సాధువులు ముందు ఉంటారు. సాధువులలో కొందరు మిలియనీర్లు కూడా. చాలామంది పిల్లలతోలో నగ్నంగా.

ఈసారి అర్ధకుంభమేళలో పాశ్చాత్యులు ఉత్సాహంతోనే పాల్గొనడం ఉద్యోగంలోనే ఎదురు చేసుకున్న పాశ్చాత్యులు పిల్లలుకూడా కనిపిస్తారు. 1966లో దొంగ సాధువేషం తన 30 మంది విదేశీ శిష్యులతో వచ్చి పెద్ద సంచలనం కలిగించారు.

అపద్ధర్మ ప్రభుత్వంగా ఇందిరాగాంధి ప్రభుత్వం కొనసాగే వీలు లేదు
డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ (ప్రకటన

కలకత్తా, డిసెంబరు 28

పదవీ అధికార ఎజెండాన్ని మధ్యంతర ఎన్నికలు తుడిచిపెట్టివేయగలవని, ఇందిరాగాంధి (ప్రభుత్వాన్ని అపద్ధర్మ (ప్రభుత్వంగా వ్యవహరించడానికి అనుమతించరాదని లోక్‌సభలో (ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

లేకపోతే పరిపాలనా యంత్రాంగాన్ని (ప్రభుత్వం తనకు అనుకూలంగా దుర్వినియోగం చేసి అవకాశాలు పూర్తిగా కలవని అయన అన్నారు. 72 లో కాలవ సభకు జరపడంవల్ల పరిపాలన స్తంభించగలదని తమ భావమన్నారు.

కరుణానిధి వాఖ్య

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వ్యాఖ్యానిస్తూ లోక్‌సభ రద్దును తప్పించ వచ్చుననే తమ వ్యక్తిగత అభిప్రాయమన్నారు. తమిళనాడుకు సరబరిధించినంత వరకు ఒకే ఏడాదిలో రెండు ఎన్నికలు— 1971 లో లోక్‌సభకు, 72 లో కాలవ సభకు— జరపడం వల్ల పరిపాలన స్తంభించగలదని తమ భావమన్నారు.

తమ పార్టీ సిద్ధాంత, శాసిక విధానాలను ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేయడానికి అభ్యుదయ భావాలు గల సభ్యులు అత్యధిక సంఖ్యాకులుగా ఉండేటట్లు చేస్తే ఉద్దేశంతో (ప్రధాని యీ విర్ణయాన్ని తీసుకున్నారని నృష్టం అవుతున్నదన్నారు.

వీరేంద్రపాటిల్ మౌనం

హాస్సాన్ : లోక్‌సభ రద్దు పై వ్యాఖ్యానించడానికి ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిరాకరించారు.

పార్లమెంటు ఎన్నికలతో పాటు పై మూరు శాసన సభకు కూడా ఎన్నికలు జరుగుతాయా అని (ప్రశ్నించగా, 29వ కాంగ్రెస్ పార్లమెంటరీ పరిషత్ సమావేశంలో పాల్గొని ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన ఆనంతరం తప్ప తాపేమీ చెప్పలేమన్నారు.

మైసూరు సంస్థా కాంగ్రెస్ విమర్శ

పార్లమెంటును రద్దు చేయడం (ప్రజాస్వామ్య విరుద్ధమని మైసూరు (ప్రదేశ్ సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నాగప్ప అల్వా విమర్శించారు. (ప్రజాస్వామ్య పార్టీలకు ఇది నచ్చి ఆసి, దీనిని ఎదుర్కొనడానికి తాము సిద్ధమేనని అన్నారు.

చరణ్ సింగ్ పటన

కాన్పూర్, డిసెంబరు 28 : శ్రీమతి ఇందిరాగాంధి మళ్ళీ అధికారంలోకి రాకుండా చూడాలని భారతీయ (కాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్, దేశ (ప్రజలకు, ముఖ్యంగా తమ పార్టీ కార్యకర్తలకు ఒక (ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఒక వేళ శ్రీమతి గాంధి మళ్ళీ అధికారంలోకి వచ్చినట్టయితే (ప్రజల ఆస్తి పాస్తులకు, (ప్రాథమిక హక్కులకు భద్రత అనేది వుండదని అయన హెచ్చరించారు.

బి. కె. డి. కార్యకర్తల సమావేశంలో శ్రీ సింగ్ మాట్లాడుతూ దేశ (ప్రజలను కమ్యూనిస్టుల గుప్పిటలోకి (క్రమంగా తీసుకు పోవడమే శ్రీమతి గాంధి విధానాలు, కార్య (క్రమాల అంతర్యమని అన్నారు.

శ్రీమతి గాంధి 'ఉన్మాద చర్య'
పాటిల్ వాఖ్య

బొంబాయి, డిసెంబరు 28: లోక్‌సభ రద్దు పై వంసంత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యాఖ్యానిస్తూ, ఇది ఉన్మాదచర్య అని నిప్పచ్చి నిరాశలతో తీసుకున్న చర్య అని విమర్శించారు.

అయితే ఇది అనుకోని సంఘటన కాదని అన్నారు.

శ్రీమతి గాంధికి తమ (ప్రతిష్ట పోయిందని తెలుసునని, మధ్యంతర ఎన్నికలు జరుపకపోతే తమకు పతనం తప్పదని ఆమె భావించిందని అంతకు మించి ఈ చర్యకు సహేతుకత లేదని పాటిల్ చెప్పారు.

కృపలాని వ్యాఖ్య

పార్లమెంటును రద్దు చేసే అధికారం మధ్యంతర ఎన్నికలు నిర్వహించే అధికారాన్ని గుత్తకు తీసుకొనలేదని శ్రీమతి గాంధి (ప్రయత్నాలను భగ్నం చేయడానికి ఇది ఒక్కటే మార్గమని ఆచార్య కృపలాని వ్యాఖ్యానించారు.

ఎస్. ఎస్. పి. విమర్శ

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ వ్యాఖ్యానిస్తూ, శ్రీమతి గాంధి ఎలాంటి నైతిక హక్కు లేకుండా లోక్‌సభను రద్దు చేశారని, ఈ చర్యలకు దేశ (ప్రజలు తీసుకుని, ఈ చర్యలకు తగిన బుద్ధి చెప్పాలని (ప్రతిపక్ష యువకులతో ఉప్పరదుబాయ్ లా అన్నారు.

మాకు అభ్యంతరం లేదు. మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయని వారి జాబితాలో తమ పేరు కూడా చేర్చమని నేను శ్రీ విజయలక్ష్మి గుర్తుకు తెచ్చడానికి కూడా సిద్ధంగా ఉన్నాను మా లక్ష్యం యీ దేశాన్ని, (ప్రజాస్వామ్యాన్ని కాపాడడం మాత్రమే.

సరిహద్దు వివాదాన్ని (ప్రస్తావించి ఒక సారి పరిష్కారమైన విషయాన్ని మరల (తవ్వి రాదన్నారు.

పార్టీల ఫిరాయింపులు నిషేధించాలనీ అలాంటి సభ్యులను అనర్హులుగా చేయాలనీ ఆయన కోరారు.

లోక్‌సభకు పోటీ చేయను
సంజీవరెడ్డి (ప్రకటన

పనాజీ, డిసెంబరు 28 : లోక్ సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో తాము పోటీ చేయబోవడం లేదని సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు లోక్‌సభ మాజీ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నటి రిక్కడ చెప్పారు.

శ్రీ రెడ్డి రిక్కడ పార్టీ నాయకుల్తో రాజకీయ పరిస్థితిపై సమీక్ష జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.

ఎస్. ఎస్. పి. విమర్శ

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ వ్యాఖ్యానిస్తూ, శ్రీమతి గాంధి ఎలాంటి నైతిక హక్కు లేకుండా లోక్‌సభను రద్దు చేశారని, ఈ చర్యలకు దేశ (ప్రజలు తీసుకుని, ఈ చర్యలకు తగిన బుద్ధి చెప్పాలని (ప్రతిపక్ష యువకులతో ఉప్పరదుబాయ్ లా అన్నారు.

మాకు అభ్యంతరం లేదు. మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయని వారి జాబితాలో తమ పేరు కూడా చేర్చమని నేను శ్రీ విజయలక్ష్మి గుర్తుకు తెచ్చడానికి కూడా సిద్ధంగా ఉన్నాను మా లక్ష్యం యీ దేశాన్ని, (ప్రజాస్వామ్యాన్ని కాపాడడం మాత్రమే.

సరిహద్దు వివాదాన్ని (ప్రస్తావించి ఒక సారి పరిష్కారమైన విషయాన్ని మరల (తవ్వి రాదన్నారు.

పార్టీల ఫిరాయింపులు నిషేధించాలనీ అలాంటి సభ్యులను అనర్హులుగా చేయాలనీ ఆయన కోరారు.

ఎన్నికల పొత్తుపై దృఢమైన నిర్ణయం
నిజలింగప్పకు సంజీవరెడ్డి సూచన

హాస్సాన్, డిసెంబరు 28 : ఇతర పార్టీ ఎన్నికల పద్ధతులపై యీ నెల 29వ ఢిల్లీలో జరిగే పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో దృఢమైన నిర్ణయాన్ని తీసుకోవలసిందిగా (శీ

పార్లమెంటేరియన్లచేస్వచ్ఛంద ప్రవర్తననీయమవళిఅనుసరణ

కామన్వెల్త్ సభాపతుల సభలో రాష్ట్రపతి గిరి ఉద్బోధ:

సభ్యులు సభాగౌరవం కాపాడాలని పిలుపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:

పార్లమెంటు ప్రమాణాల పరిరక్షణకు పార్లమెంటేరియన్లు స్వచ్ఛంద గౌరవభావంతో తమకు తాముగా ప్రవర్తనా **నియమావళిని రూపొందించుకోవాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి** పిలుపు ఉద్బోధించారు.

కామన్వెల్త్ సభాపతుల ద్వితీయ మహా సభలు శ్రీ గిరి ప్రారంభోత్సవం చేస్తూ, పార్లమెంటు కార్యక్రమాల నిర్వహణలో ప్రస్తుతం సభాపతి ఎదుర్కొంటున్న సాధక బాధకాలను గురించి ప్రస్తావించారు.

ప్రవర్తన నియమావళిలను రూపొందించాలని ఆనేకసార్లు సూచించడం జరిగింది. అయితే ఈ ప్రవర్తన నియమావళిలు తమకుతాముగా విధించబడినవైనచో, వాటికి విలువ ఏమి ఉంటుంది ? అని ఆయన ప్రశ్నించారు.

భారత్ సహా 14 కామన్వెల్త్ దేశాల సభాపతులు, సభాధ్యక్షులు పార్లమెంటుకు వందించిన కొన్ని ముఖ్యమైన రాజ్యాంగ సవరణ అంశాలపై చర్చ జరుపుతారు. ఈ సభ మొదట 1969లో అట్టావాలో జరిగింది.

నేటి మధ్యాహ్నం, రేపు ఉదయం జరిగే సమావేశాలలో న్యాయ, పరిపాలనా విభాగాల మధ్య సంబంధాల చర్చకు వస్తాయి. పార్లమెంటరీ ఆధికారాలు, హక్కుల పరిరక్షణ, పార్లమెంటరీ కార్యక్రమాల నిర్వహణ సమస్యలు, చర్చపై సభాపతి అదుపు, సభాపతి బాధ్యతలు మున్నగునవి ఈ సమావేశంలో చర్చకు వస్తాయి.

క్రమశిక్షణ, ఇతరుల అభిప్రాయం అవగాహన చేసుకునే వాంఛ, పరస్పర గౌరవ భావం వల్లనే సభ ప్రమాణాల పరిరక్షణ కాగలదని శ్రీ గిరి అన్నారు.

ఏ వ్యక్తికయినా, ఏ పాదాలో ఉన్నా ఈ గుణాలు మనుషికంగా ప్రధానమని, శాసన సభ్యునికి ఇవి మరింత ముఖ్యమని ఆయన చెప్పారు. భారత పార్లమెంటు వాస్తుత్వాత్యానికి- ఆధిక ప్రాధాన్యతనిచ్చినదని, అందువల్ల ఉత్తమమయిన ప్రవర్తనతో వ్యవహరించే బాధ్యత పార్లమెంటేరియన్‌పై కలదని ఆయన వివరించారు.

వహేతుకమైన చర్చ, వాదనకు అనవ్య ప్రవర్తన ప్రత్యామ్నాయం కాజాలదు. ఉద్రిక్త చర్చవల్ల తన ప్రజలను ఆకట్టుకోవచ్చునని ఏ సభ్యుడు ఆశించకూడదు. ఆ సభ్యుని చర్చవల్ల కలిగే ప్రతికూలతలను ఆయన కృషిని ప్రజలు నిర్ణయిస్తారు అని శ్రీ గిరి అన్నారు.

మర్యాద, హుందాతనం మానవ సమాజం ప్రతిష్టను ఇనుమడింపచేసే గుణాలు. ప్రజాస్వామ్య జీవనాన్ని, నిజమైన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని పటిష్టం చేయగల పార్లమెంటు గౌరవ ప్రతిష్టలను, అధికారాన్ని కించపరిచే చర్యకు ఏ సభ్యుడు పూనుకోనేడని మనం ఆశిద్దాం అని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

ఈ సంక్లిష్ట ప్రపంచంలో ఇంకా అనంతమైన ప్రజాసీకం మనుగడ కోసం నిరంతరం పోరాడుతున్న విషయాన్ని గురించి శ్రీ గిరి ప్రస్తావించారు. జీవించడానికి ముఖ్యమైన పరాశైన తిండి, బట్ట, గృహావసతి ఇంకా అందరికీఅందుబాటులోలేవని ఆయనఅన్నారు.

ఏ ప్రజాస్వామిక సమాజంలోనైనా వని చేయడానికి, జీవించడానికి ప్రతి పౌరునికి హక్కు ఉన్నది. మనం సమాజంలో ఇంకా సంపన్న వర్గాలు, బీదవర్గాలు అని రెండు వర్గాలను గురించి మాట్లాడుతున్నాం. దేశాలను గురించిన ప్రస్తావన వచ్చినప్పుడు అభివృద్ధి దేశాలని, వర్ధమాన దేశాలని అంటాము అని శ్రీ గిరి అన్నారు.

తెలంగాణాకు అభివృద్ధి పథకం

పాంకేతిక నిపుణులసంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 28 • తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం ఒరిగిన అభివృద్ధి, దాని ప్రత్యేక సమస్యలు, అభివృద్ధికి గల వివరములు దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తుకు సంబంధించిన బృహత్తర ప్రణాళికను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సాంకేతికమైన సలహా ఇవ్వడానికి ప్రత్యేకంగా ఒక వివిధుల సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

ప్రణాళికలు—సహకార శాఖకు ప్రభుత్వ కార్యదర్శి దీనికి అధ్యక్షులు, ఈ శాఖాధ్వే రెక్టరు దీనిలో సభ్యుడు—కార్యదర్శి కూడా. మిగిలిన సభ్యుల పేర్లు ఇలా—

డాక్టర్ వి. కె. చ్చి (అఖిల పరిశ్రమల శిక్షణాలయం డైరెక్టరు హైదరాబాద్) డాక్టర్ గౌతమ్ పిథుర్ (ఉస్మానియా ఆర్థిక శాస్త్ర ఆచార్యుడు) డాక్టర్ పి. హెచ్. దేసు పంతరావు (ఆర్థికాభివృద్ధి సంస్థ ఢిల్లీ), డాక్టర్ ఎ. ఎం. ఖ్వాజా (ఆర్థికాభివృద్ధి సంస్థ ఢిల్లీ) డాక్టర్ ఎన్. మంజూర్ ఆలం (ఉస్మానియా విశ్వవిద్యాలయం భూగోళ శాస్త్ర ఆచార్యుడు) డాక్టర్ వి. ఎల్. ఎస్. ప్రకాశరావు (ఆర్థికాభివృద్ధి సంస్థ ఢిల్లీ)

తెలంగాణా అభివృద్ధి సంఘం గత దాది జూన్ 26న సమావేశమై తెలంగాణా అభివృద్ధి భవిష్యత్తును, దాని వనరులను దృష్టిలో ఉంచుకొని బృహత్ ప్రణాళికను తయారు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకుగాను ఒక సాంకేతిక సలహా సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం భావించి, ఫ్రస్తుత సభ్యులతో దానిని నియమించింది.

—:o:—

లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు

27 కోట్ల మంది ఓటర్లు

పాల్గొనే సూచన

న్యూఢిల్లీ, డిశంబరు28: 18 రాష్ట్రాలు 9 కేంద్రపాలిత ప్రాంతాలలోని 27 కోట్ల మంది ఓటర్లు మార్చి మొదటి వారంలో జరిగే కొత్త లోక్‌సభ ఎన్నికలలో పాల్గొంటారు. 1967లో కన్నా ఈ ఓటర్ల సంఖ్య 3 కోట్లు ఎక్కువ.

నిశ్చితమైన అయిదు సంవత్సరాల గడువుకంటే ఒక సంవత్సరం ముందుగా లోక్‌సభకు ఎన్నికలు జరగడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే ప్రథమం.

ప్రస్తుతం రాష్ట్రపతిపాలన కింద ఉన్న పశ్చిమబెంగాలుపై కొన్ని రాష్ట్రాలకూడా తమ శాసనసభలకు ఎన్నికలు జరపడానికి నిర్ణయించవచ్చు.

కాంగ్రెసుపార్టీలో చీలిక లోక్‌సభ రద్దు అయి, మధ్యంతర ఎన్నికలు జరపడానికి ప్రధాన కారణం.

1969 జూలైలో బెంగుళూరు ఎ.ఐ. సి.సి. సమావేశానంతరం కాంగ్రెసులో చీలిక ఏర్పడి అవిభక్త కాంగ్రెసులోని 64 మంది సభ్యులు నవంబరులో డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ వాయికత్వాన సంస్థ కాంగ్రెసు సభ్యులుగా ప్రతిపక్షంలో కూర్చున్నారు.

అప్పటినుంచి 523 మంది సభ్యులు గల లోక్‌సభలో 225 మంది సభ్యుల మద్దతుగల శ్రీమతి గాంధి సంస్థ కాంగ్రెస్, స్వతంత్ర, ఎస్. ఎస్. పి. వంటి ప్రతిపక్షాల తీవ్ర దాడికి గురి అవుతున్నది.

కాంగ్రెసులో చీలిక ఏర్పడినప్పటికి, పార్లమెంటు ఉభయ సభలలోను కూడా ఒక్క ప్రధాన సమస్య మినహా మిగతాలన్నింటిలోను కేంద్రప్రభుత్వం మెజారిటీ సభ్యుల మద్దతు పొందింది.

మాజీ సంస్థానాధిపతుల భరణాల రద్దు విషయంపై రాజ్యసభలో జరిగిన ఓటింగులో మాత్రం మెజారిటీ లభించలేదు.

మాజీ సంస్థానాధిపతుల భరణాల రద్దు కేసుపై సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన తర్వాత, మాజీ సంస్థానాధిపతుల భరణాల రద్దు నిమిత్తం తన విధానాలకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని శ్రీమతి గాంధి లోక్‌సభలో ప్రకటించారు. రాజ్యాంగ పరిధికి లోబడి ఈ లక్ష్యం సాధింపబడగలదని ఆమె పలికియిచ్చారు.

ఆంతలో డాక్టర్ రామసుభగ్‌సింగ్—సంస్థా కాంగ్రెసు—శ్రీ ఎన్.జి. రంగా—స్వతంత్ర—లు చేసిన సూచనను తాను గుర్తు పెట్టుకొంటున్నట్లు శ్రీమతి గాంధి పలికి ఎప్పుడు ఉభయ సభల సభ్యులకు అనుమానం కలిగించింది. శ్రీమతి గాంధి రాజీనామాచేసి, ప్రజల నుంచి కొత్తగా ఆదేశం పొందాలని ఆ ఉభయ నాయకులు సూచించారు.

—:o:—

హైదరాబాద్, డిసెంబరు 28: హోంశాఖ మంత్రి జలగం వెంగళరావు శ్రీకాకుళంజిల్లాలో రెండురోజులు పర్యటించారు. నిన్న యిచ్చటికి తిరిగి వచ్చారు. ఆ జిల్లాలో పరిస్థితులు బాగా మెరుగుపడినవని ఇక్కడికిరాగానే తెలియజేశారు.

భారత్‌ను కమ్యూనిస్టుల పరం చేయడానికి దారితీసే చర్య

మధ్యంతర ఎన్నికలద్వారా ప్రజల తీర్పును కోరడంపై రాజాజీ హెచ్చరిక

మద్రాసు, 28 సెప్టెంబర్

